ప్రజాశక్తి
గురువారం 26 అక్టోబర్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా







ఎంబి స్టేడియాన్ని పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు

బిజెపి చేతిలో కీలుబొమ్మలు కావొద్దు

- వైసిపి, టిడిపి, జనసేనలకు సిపిఎం హితవు
- 'ప్రజారక్షణ భేరి' బహిరంగ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వర్షాభావంపై ప్రభుత్వం స్పందించాలి

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ డిమాండ్
- సాగు, తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఈ ఏడాదిలో వర్షాభావ పరిస్థితులతో జిల్లాలో అన్ని మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయని, పండిన పంటలకు కూడా తెగుళ్లు సోకడంతో రైతులు, కౌలురైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వేలాది ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, వ్యవసాయ కార్మికులకు కూడా పని లేకుండా పోయిందని తెలిపారు. చిన్న రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో తాగునీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, పని కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు పని చూపించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని కోరారు. వేదాద్రి-కంచెల ఎత్తిపోతల పథకం కింద వేలాది ఎకరాలు సాగవుతున్నాయని, అయితే గత నాలుగేళ్లుగా నిర్వహణ సరిగాలేక ఈ ఎత్తిపోతల పథకం నిర్వీర్యం అవుతోందని తెలిపారు. మోటార్లు, పంపుసెట్లు పాడైపోయాయని, దీంతో సరిగా సాగునీరు, సమీప గ్రామాలకు తాగునీరు అందడంలేదని పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డివి కృష్ణ డిమాండ్ చేశారు.

దసరా సెలవులు పూర్తవడంతో తిరుగు ప్రయాణీకులు, దుర్గగుడికి వచ్చి వెళుతున్న భవానీలతో కిటకిటలాడుతున్న విజయవాడ ఆర్‌టిసి బస్టాండ్




బస్టాండ్ కిటకిట

రైతు కంట కన్నీరు

నెర్రెలిస్తున్న వరి పొలాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

'గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు శివారు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బెల్లంకొండ మహంకాళిరావు స్వంత గ్రామంలో ఎనిమిదెకరాలను కౌలుకు తీసుకున్నారు. నాట్లు వేయడానికి, కలుపు తీయడానికి, రెండు కోటాలు ఎరువులు, సస్యరక్షణకు పురుగుమందుల పిచికారీకి ఎకరాకు సగటున రూ.23 వేలు ఖర్చు చేశారు. ఎనిమిదెకాల సాగుకు రూ.2.30 లక్షలు ఖర్చయింది. అయితే కాల్వ నీరు అందకపోవడంతో పొట్టదశలోనే మాగాణి పొలం నెర్రెలిచ్చింది. దీంతో తాను పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాదని రైతు మహంకాళిరావు లబోదిబోమంటున్నారు. ఇది ఈ ఒక్క రైతు సమస్య మాత్రమే కాదు. ఈ గ్రామంలోని మొత్తం 80 ఎకరాల్లో సాగు చేపట్టగా, 40 ఎకరాల్లో భూమి నెర్రెలిచ్చింది. ఇక్కడే కాదు.. పులిగడ్డ ఇరిగేషన్ సబ్ డివిజన్ దివి ఈస్టు సెక్షన్ (కోడూరు కాల్వ) వారాబందీలో మూడు రోజుల వంతు బుధవారంతో పూర్తయింది. అయినా రామకృష్ణాపురం శివారు ఊటగుండం, బసవన్నపాలెం, ఉల్లిపాలెం, ఇరాలి, ద్వారకతోపాటు హంసలదీవి, పాలకాయతిప్పల్లోని వరి (మిగతా 6లో)





బ్యారేజీకి నీటి విడుదల పెంపు

రైతులు, ప్రతిపక్షాల ఆందోళనలతో ప్రజాప్రతినిధులపై ఒత్తిడిని పెంచాయి. ఈ నేపథ్యంలోనే పులిచింతల, పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజీకి నీటి విడుదలను పెంచారు. పట్టిసీమలో 17 పంపుల నుంచి 5,950 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పట్టిసీమ ద్వారా దాని పరీవాహక ప్రాంతంలో సాగు, తాగునీటి వినియోగం పోను ప్రకాశం బ్యారేజీ వద్దకు 3 వేల క్యూసెక్కులు నీరు వస్తోంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి గత వారం రోజులుగా ఆరు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తాజాగా బుధవారం నుండి అదనంగా మరో రెండు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 11 వేల క్యూసెక్కుల నీరు గురువారం నాటికి బ్యారేజి వద్దకు చేరుతుంది. ఈ నీటిలో గుంటూరు జిల్లాకు 3 వేల క్యూసెక్కులు పోను, 8 వేల క్యూసెక్కులు కృష్ణా డెల్టాకు విడుదల చేస్తారు. శుక్రవారం నాటికి కాల్వలకు పూర్తి సామర్థ్యంలో నీరు విడుదల అవుతుందని అధికారులు చెబుతున్నారు.



దసరా ఉత్సవాల ద్వారా రూ.7.07 కోట్ల ఆదాయం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఎటువంటి లోటుపాట్లు లేకుండా శాఖల సమన్వయంతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఈ ఉత్సవాల్లో 12.80 లక్షల మంది దుర్గమ్మను దర్శించుకున్నారని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలపై నగరంలోని కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాల్లో ఇప్పటివరకు రూ.20 లడ్డూ ప్రసాదం ఆదాయం కింద 22,23,549 టికెట్ల ద్వారా 4 కోట్లా 44 లక్షల70 వేల 980 రూపాయలు, రూ.500 దర్శన (మిగతా 6లో)

లక్ష్మీ తిరుపతమ్మ నర్సరీ బాధిత రైతులకు న్యాయం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు హామీ

ప్రజాశక్తి - విజయవాడ, నందిగామ : పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు అవసరైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు చెప్పారు. గంపలగూడెం మండలం ఊటుకూరు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ నర్సరీకి చెంది పంట నష్టపోయిన రైతులు, వ్యవసాయ, ఉద్యాన, వివిధ శాఖ అధికారులతో బుధవారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ 2016-2017లో లక్ష్మీ తిరుపతమ్మ నర్సరీకి చెందిన నకిలీ విత్తనాలు, నారుతో పంట నష్టపోయినట్లు బాధిత రైతులు ఫిర్యాదు చేశారని, దీనిపై పూర్తి స్థాయిలో విచారించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జరిగిన నష్టంపై పూర్తి వివరాలను కలెక్టర్ బాధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ఎకరాకు కనీసం 20 నుండి 25 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, కేవలం 10 నుండి 15 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చిందని వివరించారు.

రూ.91 వేల చొప్పున నష్టపరిహారం
కలెక్టర్‌కు కౌలు రైతు సంఘం నేతల వినతి

ఈ సమావేశంలో ఏపి కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గువ్వల సీతారెడ్డి, (మిగతా 6లో)




కలెక్టర్ డిల్లీరావుకు వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు సంఘం నేతలు జి.సీతారెడ్డి, చనుమోలు సైదులు, నరసింహా తదితరులు



నిమజ్జనానికి తీసుకెళ్తున్న దృశ్యం

ఘనంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవం

పెనుగంచిప్రోలు : మండలంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లు ముగింపు సందర్భంగా బుధవారం ఘనంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవాలు జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలోని, తూర్పు బజార్ దుర్గా మల్లేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని, వడ్డెర కాలనీ రామాలయంలో నిర్వహించిన దేవి మండపాల్లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై అమ్మవారిని ఉంచి మేళతాళాలతో యువకులు నత్యాలతో గ్రామ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించి స్థానిక మున్నేరులో నిమజ్జనం చేశారు. ఈ నవరాత్రుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ ఆట పాటలతో సంప్రదాయ బద్ధంగా గడిపారు. ఈ కార్యక్రమంలో యాత్రికులు పాల్గొన్నారు.



పోతురాజు ఏసుదాసును అభినందిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏసుదాసు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమి తులైన పోతురాజు ఏసుదాసు అభినం దన సభ కొండపల్లిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ మాట్లా డుతూ సుదీర్ఘకాలం నుంచి వివిధ పదవుల ద్వారా కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందిస్తున్న పోతురాజు ఏసుదాసుకు పార్టీలో సముచిత స్థానం లభించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ అన్నారు. కొండపల్లి పట్టణానికి చెందిన ఏసుదాసు పార్టీలో ఎప్పటి నుంచో పనిచేస్తూ ఎంపిటిసి సభ్యుడిగా, ఉమ్మడి కష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి అధ్యక్షుడిగా, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడిగా ఎన్నో పదవులను నిర్వర్తించారని చెప్పారు. ఆయన పార్టీకి అందించిన సేవలను రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారన్నారు. మూడు నాలుగు దశాబ్దాల నుంచి మైలవరం నియోజకవర్గానికి రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శి పదవి రావడం ఇదే తొలిసారి అన్నారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ తనపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కషి చేస్తానని చెప్పారు. అనంతరం ఏసుదాసును సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల నాగేంద్ర ప్రసాద్, కొండపల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు చెరుకు ఆనందరావు, మాజీ పంచాయతీ సభ్యుడు రాగాల రాము తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ శివారు పల్లగిరి కొండపై ఉన్న త్రిశక్తి మాత ఆలయంలో శ్రీ కనకదుర్గమ్మ - శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవార్లను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థప్ర సాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎంఎల్ఎ

పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి \ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బందితో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ రానున్న నెల రోజుల్లో మా కౌన్సిల్ ఏర్పడి దాదాపు 24 కోట్ల రూపాయల నిధులతో అభివధి పనులు చేపట్టామని, కాని ఇప్పటికీ శానిటేషన్ వ్యవస్థపై ఫిర్యాదులు రావడం దురదృష్టకరమని అసహనం వ్యక్తం చేశారు. కొన్ని వార్డుల్లో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవ్వడం నిజంగా ఆమోదయోగ్యం కాదని, మీకు కావల్సిన అన్ని సదుపాయాలు మా కౌన్సిల్ ద్వారా అందజేస్తున్నామని అన్నారు. ట్రాక్టర్లు, ఆటోలు వార్డులకు సరిపోయేలా శానిటరీ సిబ్బంది అందరూ అందుబాటులో ఉన్నా కనీస బాధ్యత తీసుకోకవడం వల్లే ఇలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని మండిపడ్డారు. ముందు ముందు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని



సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

హెచ్చరించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే స్వయంగా తమకు తెలియజేయాలని ఇంటిని ఎలా శుభ్రంగా ఉండాలి అని కోరుకుంటారో జగ్గయ్యపేటను ఇంటిలా భావించేలా ఇక నుంచైనా బాధ్యత గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, వైసిపి నాయకులు తన్నీరు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు శంకుస్థాపన చేశారు. గడపగడపకు– మన ప్రభుత్వం" నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మరో రూ.5 లక్షల వ్యయంతో జగనన్న కాలనీలో స్వాగత ద్వారం (ఆర్చ్) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ జగనన్న పాలనలో గ్రామాల్లో కొత్త శోభగ్రామాలను పట్టణాలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. గ్రామంలో మురుగునీటి పారుదల సమస్యకు.. మట్టిరోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. చేపట్టిన అభివద్ధి పనులను పూర్తి చేయాలని



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

కాంట్రాక్టర్లను ఆదేశించారు. జడ్పీటీసీ ముక్కపాటి నరసింహారావు ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి బస్సు యాత్ర విజయవంతం కావాలి

ప్రజాశక్తి - నందిగామ : నిజం గెలవాలి బస్సు యాత్ర దిగ్విజయవంతం చేయాలని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ఆరోపించారు. నందిగామ పట్టణ శివారు పల్లగిరి కొండ పై పట్టణ తెదేపా కౌన్సిలర్లు తెదేపా నేతల బందం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవాలయంలో నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం నిలకడగా ఉండాలని కోరారు.



పల్లగిరి కొండపై ప్రదర్శన చేస్తున్న టిడిపి నాయకులు

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భవానీపురం పరిధిలోని 11 కె.వి. మసీదు ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈనెల 26వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకూ (రెండు గంటల పాటు) భవానీపురం అల్లుడు పేట, బ్యాంకు సెంటర్, సుధాకర్ మెడికల్ షాప్ రోడ్డు, రాజేంద్ర వీధి, నాగార్జున వీధి, మసీదు రోడ్డు, రంగున్ సాహెబ్ వీధి, కరకట్ట, ఆలివ్ హోటల్ వెనుక వైపు, సైన్స్ సెంటర్ ఏరియా ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.



బతుకమ్మల ఊరేగింపు నిర్వహిస్తున్న దశ్యం

బతుకమ్మల ఊరేగింపు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో బుధవారం బతుకమ్మల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. 11వ వార్డులో కనకదుర్గమ్మ, 6 బతుకమ్మలు ఊరేగించారు. 18 వ వార్డులో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకొని, చివరి రోజు మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని మేళతాళాలతో, కాలనీ వాసులతో కలిసి ఊరేగింపుగా బయలుదేరారు. మున్నేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భండారు వెంకట్రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిలో నందిగామ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పురపాలక సంఘం అధికారుల ఉదాసీనత వైఖరితో నందిగామ పట్టణంలో నానాటికి దుర్భర పరిస్థితులు నెలకొంటున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చేసే అభివృద్ధి మాట ఏమో కానీ ప్రతి పని వివాదాస్పదమవుతుందనే ఆరోపణలు ఎదుర్కొం టున్నారు. ముఖ్యంగా గాంధీ సెంటర్లోని విగ్రహాల తొలగింపు, ఏర్పాటు విషయం హైకోర్టు వరకు వెళ్లి ప్రస్తుతం గాంధీ సెంటర్లో సాయంత్రం పూట కనీసం వీధి దీపాలు కూడా వెలిగించలేని దుస్థితికి కారణమని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీ సెంటర్లో కోర్టు వివాదంలో ఉండగానే ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి సైతం విద్యుత్ పెట్టలేని పరిస్థితికి పురపాలక సంఘం అధికారులు చేతులెత్తేసినట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటుకు ముందు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి గత నగర పంచాయతీ సమయంలో ఏర్పాటు చేసిన నాలుగు విద్యుత్ లైన్ల ఇనుప స్తంభం పీకి పడవేసిన మున్సిపల్ అధికారులు దానిని ఎక్కడ వేశారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఏ సమయంలో నవనందిగామ నిర్మాణం పేరిట గాంధీ సెంటర్ నుండి రామన్నపేట రోడ్డు, గాంధీ సెంటర్ నుండి చందర్లపాడు రోడ్డు విస్తరణ పనులు సందర్భంగా ముందస్తు ప్రణాళిక లేకుండా చేశారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పురపాలక సంఘం అధికారులు మంచినీటి లైన్లు, విద్యుత్ శాఖ లైన్లు మార్చకుండానే హడావుడిగా తవ్వకాలు చేపట్టడం వలన నేటికీ కూడా మంచినీటి పైపులైన్లు సక్రమంగా లేకపోవడం వలన పట్టణ పరిధిలోని అనేక వార్డులకు వారం పది రోజులు దాటినా మంచినీరు అందని పరిస్థితి నెలకొంది. నందిగామ లో ప్రజా సమస్యలపై సిపిఎం, ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఆందోళనలు కూడా చేయటం జరిగింది. దీనికి తోడు విద్యుత్ లైన్ లు మార్చాలంటూ వారానికో, 10 రోజులకు ఒక మారు విద్యుత్ శాఖ అధికారులు నూతన స్తంభాల పేరిట విద్యుత్ కోత విధిస్తూ పట్టణ ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ప్రస్తుతం వెడల్పు చేసిన రోడ్లకు ఆనుకొని ఇష్టాను సారంగా వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ తోపుడుబండ్లు రోజువారి వ్యాపారం నిర్వహిస్తూ నందిగామ నుండి చందర్లపాడు వెళ్లే రోడ్డులో రైతు బజార్ ముందు విపరీతంగా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారు.

ఎక్కడి చెత్త అక్కడే...

నందిగామ పురపాలక సంఘం పరిధిలో ఇంతవరకు శానిటరీ ఇన్స్పెక్టర్ లేకపోవడం గమనార్హం. అనుభవం లేని ఒక వ్యక్తిని శానిటరీ విభాగంలో 20 వార్డులలో పర్యవేక్షణకు వేయటం, అతనికి పర్యవేక్షణ అనుభవ లేకపోవడం వల్ల పట్టణంలో అనేకచోట్ల చెత్త ఎత్తే వారే లేక మురికి కాల్వలు క్లీన్ చేసేవారే కరువయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు పబ్లిక్ టాయిలెట్లు పేరిట టిడిపి కళ్యాణ మండపం వద్ద, రామన్నపేట రోడ్డులోని ట్రావెల్స్ బంగ్లా రోడ్డు ఆరంభ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేయటం ప్రతిపక్ష పార్టీలతో పాటు ప్రజలను కూడా విస్మయానికి గురిచేసింది. రామన్నపేట రోడ్డులోని జిల్లా కోర్టు వద్ద రోడ్డు అడ్డంగా కల్వర్టు నిర్మించి రెండు నెలలు పూర్తి అవుతున్న నేటికీ దాని అప్రోచ్ రోడ్డు పోయకుండా వదిలివేయటం పాలక సంఘం అధికారుల తీరుతెన్నులకు అద్దం పడుతోంది. దాదాపుగా 15 నుంచి 20 గ్రామాల నుంచి ఈ రోడ్డు ద్వారా ప్రతినిత్యం ప్రజలు రైతులు, విద్యార్థినీ, విద్యార్థులు, వలస కూలీలు నందిగామ చేరుకోవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రధాన రహదారి మూత పడటంతో చుట్టుపక్కల నుంచి తిరిగి రావలసిన పరిస్థితులలో ప్రమాదాలు జరుగుతున్నాయని అపవాదును పురపాలక సంఘం అధికారులు మూటకట్టుకోవాల్సి వస్తుంది.



నీటి కోసం పడిగాపులు పడుతున్న స్థానికులు



మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ప్రజలు (ఫైల్)



రోడ్డుపైనే నిల్వ ఉన్న చెత్త



మాట్లాడుతున్న వాకా రామచంద్రరావు

గీత కార్మికులకు రక్షణ కల్పించాలి

ఎపి కల్లుగీత కార్మిక సంఘం

ప్రజాశక్తి-ఉయ్యూరు: కల్లుగీత వృత్తికి రక్షణ లేక గీత కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితుల్లో కల్లుగీత కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలని, నీరా ప్రాజెక్టు చేపట్టి ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు వాకా రామచంద్రరావు డిమాండ్ చేశారు. స్థానిక నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం నిర్వహించి సంఘం జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కల్లుగీత కార్మిక సంఘం గీత కార్మికుల సమస్యలు, హక్కుల సాధనకు నిరంతరం పోరాడుతుందన్నారు. కల్లుగీత వత్తికి ప్రభుత్వం నుండి ఎటువంటి రక్షణ లేకపోవటంతో గీత వృత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. వృత్తిదారులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించినప్పటికీ విధివిధానాలు ప్రకటించకపోవటంతో చెట్టుపై నుండి పడిన వారికి పరిహారం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విశ్వకర్మ కౌసల్య యోజన పథకంలో కల్లుగీత వృత్తి చేర్చకపోవడం అన్యాయమన్నారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పలగాని నాగేశ్వరరావు, వాకా రామచంద్రరావు, ఉపాధ్యక్షులుగా పామర్తి వెంకటేశ్వరరావు, భూపతి బోడిబాబు, సహాయ కార్యదర్శులుగా కాగిత అజయ్‌బాబు, పామర్తి వెంకటేశ్వరరావుతో పాటు మరో 20 మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీ ఏర్పాటైంది.



రిటైనింగ్ వాల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

వేగంగా రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు పనులు

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ

కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబడి సుందరంగా, ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటుకు కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వర డీపీ స్టేషన్ వరకు 1.25 కిమీ పొడవున సుమారు రూ.7.8 కోట్ల విఎంసి నిధులు, రూ.4.5 కోట్ల అర్బన్ గ్రీనరీ నిధులతో నిర్మిస్తున్న రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కును విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధువారం పరిశీలించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీ కెనాఫీ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, రోడ్లు, బేస్మెంట్ పనులను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్‌ను ఇంకా పొడిగించాలని, కాంపౌండ్ వాల్ ఎత్తును పెంచాలని అధికారులను ఆదేశించారు. నదీతీరంలో సాయంత్ర వేళ కుటుంబ సభ్యులతో గడిపేందుకు రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రివర్ ఫ్రంట్ పార్క్ ది ప్లాజా... వారధి నుంచి రామలింగేశ్వనగర్ వరకు నది వెంబడి రిటైనింగ్ వాలుకు ఆనుకుని నిర్మిస్తున్న ఈ పార్కుపై సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దష్టి సారించారని చెప్పారు. ఇందులో నిర్మించే వాకింగ్ ట్రాక్ ఒకేసారి 250-500 మంది వరకు వాకింగ్ చేసేందుకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఇంకా ఆహ్లాదాన్ని కలిగించేందుకు వివిధ రకాల మొక్కలతో గ్రీనరీని అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు మీటర్ల వెడల్పులో సైక్లింగ్ ట్రాక్, దానికి ఆనుకుని 10 మీటర్ల వెడల్పులో ఆహ్లాదకరంగా ఉండేలా పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో ఓపెన్ జిమ్, గ్రూప్ సిట్టింగ్ ప్లేస్, షేడెడ్ సీటింగ్ ప్లేస్ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

ఫుట్‌పాత్ పనుల పరిశీలన

ఎంజి రోడ్‌లోని పశువుల ఆసుపత్రి వద్ద జరుగుతున్న కారిడార్ ఫుట్‌పాత్ నిర్మాణ పనులను విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజి రోడ్ ఇరువైపులా 7 కిలోమీటర్ల మేర రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.7.8 కోట్లతో కారిడార్ ఫూట్ పాత్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 4 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తయ్యాయని వివరించారు.





రోడ్లు బాగు చేయాలని వినతి

ప్రజాశక్తి-గుడివాడ

పట్టణంలోని క్రైసవ శ్మశానానికి వెళ్లే రోడ్లను బాగు చేయాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణను వైసిపి ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్ కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను వైసిపి ఎస్సీ సెల్ పట్టణ కార్యదర్శులు రేమల్లి పసి, మమిళ్ల ఏలిషాలతో కలిసి ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దఎరికిపాడు, బేతవోలు, రైలేపేట, నాగవరపాడుల్లో శ్మశానాలకు వెళ్లే రాహదారిలో ముళ్లకంపలు, చెట్లు పెరిగాపోయాయని వాటిని తొలగించాలని కోరారు.

ముగిసిన ఉత్సవాలు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి రైతు బజారులో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న కనకదుర్గమ్మ నిమజ్జన ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. రైతు బజారు కూరగాయల రైతులు, డ్వాక్రా స్టాల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో, రైతు బజారు ఎస్టేట్ అధికారి లంకె బలి చక్రవర్తి పర్యవేక్షణలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం అమ్మవారి నిమజ్జనం కోలాహలంగా నిర్వహించారు. మహిళా రైతులు, డ్వాక్రా మహిళలు, రైతు బజారు సిబ్బంది సందడిగా అమ్మవారి నిమజ్జన ఉత్సవంలో పాల్గొన్నారు.



ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడివాడ

గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో ఇటీవల మరణించిన చేబ్రోలు నాగేశ్వరమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పరామర్శించి బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొర్రా దనకోటి, పెద్దిబోయిన నరసింహరాజు, నందమూరి రాజశేఖర్, మేకా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తుకు ఐక్యంగా ఉద్యమించాలి : సిపిఎం

ప్రజాశక్తి-మోపిదేవి: రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని, నవంబర్ 15న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బండి ఆదిశేషు కోరారు. బుధవారం మోపిదేవిలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని బిజెపి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రగిలించి జాతీయ సమైక్యతకు విఘాతం కలిగిస్తుందన్నారు. బిజెపికి ఏ మాత్రం తీసిపోకండా రాష్ట్రంలోని వైసిపి రాష్ట్ర సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందన్నారు. అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష టిడిపి, ప్రశ్నిస్తానని వచ్చిన జనసేన బిజెపిని బలపరుస్తూ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. ప్రశ్నించే వారిపై దాడులు జరగడం, కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు చౌటుపల్లి రవి, మండల కమిటీ సభ్యులు రాజశేఖర్, పులివర్తి నాగమల్లేశ్వరరావు, మరీదు సురేష్, వెంకటేశ్వరావు, కొమ్ము జయ, బండి నిర్మల తదితరులు పాల్గొన్నారు.



కొండాలమ్మను దర్శించుకున్న సిఎం సలహాదారు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామాలలో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు ఆర్ ధనుంజయ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం ఛైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదము శేష వస్త్రములతో సత్కరించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.



బస్సుయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : రాష్ట్రాభివద్ధి కోసం ఆహర్నిశలు శ్రమించిన టీడీపీ. అదినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో మరణించిన కార్యకర్తల కుటుంబాల భరోసానిస్తూ నిజం గెలవాలి బస్సుయాత్రకు తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి సంఘీభావం తెలిపారు. నిజాన్ని గెలిపిద్దాం... రాష్ట్రాన్ని కాపాడు కుందాం అంటూ: బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ మంత్రి రోజా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.నందమూరి ఆడబిడ్డ భువనేశ్వరమ్మ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని, పిచ్చిపిచ్చి మాటలు వాగితే రాష్ట్రంలోని మహిళలతో చెప్పుదెబ్బలు తినాల్సిస్తుందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేదప్రజలకు సేవలందినున్న భువనేశ్వరమ్మ గురించి మాట్లాడేంతస్థాయి రోజాకి లేదన్నారు.





రోడ్డును పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

బుడమేరు వంతెన పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లి వద్ద బుడమేరు వంతెన, గోతులు పడిన రహదారిని జడ్పిటిసి సభ్యులు ఎలిజబెత్ రాణి ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుడమేరు వంతెన, రోడ్డు గోతులమయంగా తయారవ్వడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంగా విమానాశ్రయానికి వెళ్లే వారు, ఇసుక రవాణా చేసే వారు అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు మౌనిక, గన్నవరం వైఎస్ ఎంపీపీ సాతులూరి కుమారి, ఎఇ శ్రీ హరి, కంకిపాడు ఎఇ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల చెకింగ్‌పై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-భవానీపురం : ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాజకీయపార్టీ ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు ప్రతి వారం నిర్వహించే రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశంలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లో ఈవీఎం గోడౌన్లో ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియపై బుధవారం ఆయన వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమైన ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు 1605 బ్యాలెట్ యూనిట్లు, 1605 కంట్రోల్ యూనిట్లు, 1695 వివిప్యాట్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి చేశామని చెప్పారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహిస్తున్నామని, రోజుకు 285 యూనిట్ల చొప్పున 20 రోజులపాటు 5,700 పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎస్ వి.నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.





హైకోర్టు న్యాయమూర్తి శ్యాం సుందర్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఒ రామారావు

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్యాంసుందర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శ్యాం సుందర్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండి తులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్. రామరావు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

నేటి నుంచి వ్యాసరచన, క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కేంద్ర ప్రభుత్వ పాఠశాల విద్య అండ్ అక్షరాస్యత విభాగం చేపడుతున్న 'ఖాదీ మహోత్సవ్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సమగ్ర శిక్ష పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 'ఖాదీ మహోత్సవ్' అంశంగా అన్ని పాఠశాలల్లో క్విజ్, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని కోరారు. క్విజ్ పోటీలో ఈ నెల 31 వరకు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలను పాఠశాల స్థాయిలో గురువారం మండల స్థాయిలో 27న, జిల్లా స్థాయిలో 28న నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాలను భాషలు, కేటగిరీ వారీగా వివరాలను సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయానికి 29వ తేదీలోపు పంపాలని ఆర్డీలు, డీఈవోలు, సమగ్ర శిక్ష ఏపీసీలకు సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు.



మాట్లాడుతున్న దేవినేని ఉమా

1 నుంచి టిడిపి జనసేన ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నవంబర్ 1 నుంచి టిడిపి జనసేన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మైలవరంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షాపరులకు నిమ్మరసం ఇచ్చి బుధవారం దీక్షలను విరమింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ మూడో తేదీన విజయవాడలో టిడిపి జనసేన విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందన్నారు. నారా భువనేశ్వరి, లోకేష్‌ను విమర్శించే అర్హత కొడాలి నాని లేదని, కొడాలి నాని పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మందుల విభాగం వద్ద షెడ్డు నిర్మించాలి

సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం కొత్తపేటలో గల షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్‌లో మందులు ఇచ్చే విభాగం దగ్గర పేషెంట్లు మండుటెండలో మందుల కోసం క్యూలైనులో వేచి ఉండాల్సి రావటం బాధాకరమని, వెంటనే ఆ ప్రాంతంలో షెడ్డు నిర్మించి రోగుల ఇబ్బందులను తొలగించాలని 50వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం బోయి సత్యబాబు షేక్ రాజా ఆసుపత్రిలోని మందుల విభాగం వద్ద మందుల కోసం ఎండలో క్యూ లైనులో వున్న రోగుల ఇబ్బందులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశ్చిమంలో కొండ ప్రాంతంలో ఎక్కువ మంది పేదలు నివసిస్తుంటారని, వారంతా పేదలని, వారు ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకుని, మందుల కోసం ఎండలో ఎలా నిలబడతారని అన్నారు. పైన రేకుల షెడ్ కూడా నిర్మించలేదని, ఈ సమస్యపై హాస్పటల్ సూపరింటెండెంట్కి, మున్సిపల్ కమిషనర్ పుండ్కర్‌కి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. ఈ విషయమై కౌన్సిల్ సమావేశంలో సిపిఎంగా ప్రతిపాదన చేయడం జరుగిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఇబ్బందులను పరిష్కరించేందుకు వెంటనే షెడ్డు నిర్మాణం చేయాలని, లేని పక్షంలో ఆందోళన చేపట్టవలసి వస్తుందని సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి కార్పొరేటర్ సత్యబాబు అధికారులకు వివరించారు.



షేక్ రాజా ఆసుపత్రిలో మందుల కోసం ఎండలో వున్న పేషెంట్లతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో బుధవారం సుమారు ఆరువేల మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. దేవస్థానం ప్రాంగణంలోని కళావేదికపై నిత్యం సాయంత్రం వేళల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుండి మంచి స్పందన లభించిందన్నారు. కాగా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకట్రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసి కంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, మజ్జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం ప్రారంభిస్తున్న జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్

ఆరోగ్య సురక్ష క్యాంపులను వినియోగించుకోండి

ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని 43,45,53,54 డివిజన్లలో నాలుగు సచివాలయాల పరిధిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఎంఎల్ఏ వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ మంచి వైద్యం చేసి చక్కటి మందులు ఇస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులకు కూడా భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో చంద్రబాబు ప్రయివేటు ఆసుపత్రులను పెంచి పోషించారన్నారు. నేడు ఆరోగ్య రంగానికి పెద్ద పీటవేస్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. అందరికీ ఇంటి ముంగిటలో వైద్య వ్యవస్థ తీసుకొచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి, మైలవరపు మాధురి లావణ్య, మహాదేవు అప్పాజీరావు, అర్షద్ అకిబ్ తదితర కార్పొరేటర్లు పార్టీ నాయకులూ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు నగర పాలక సంస్థ అధికారులు సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

శ్వేతపత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం అభివృద్ధిపై స్థానిక శాసనసభ్యులు శ్వేత పత్రం విడుదల చేయాలని జనసేన పార్టీ నాయకులు పులిపాటి ప్రకాష్ డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల స్థలాల్లో అంతా మోసం జరిగిందని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. స్థానికేతరుల వల్ల మైలవరం అభివృద్ధి కుంటు పడిందని నియోజకవర్గంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ వర్గాలు అధికంగా ఉన్నారని ఈ సారి స్థానిక అభ్యర్థులనే గెలిపించు కోవాలని అప్పుడే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని అన్నారు.





బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ మాధవి

ఆర్‌డిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు రెవెన్యూ డివిజనల్ (ఆర్‌డిఒ) అధికారిగా కొత్తా మాధవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఆర్‌డిఒగా పనిచేసిన ప్రసన్నలక్ష్మి టూరిజం రీజనల్ డైరెక్టర్‌గా విజయవాడకు బదిలీ అయ్యారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూపు-1 ఫలితాల్లో మాధవి ఆర్‌డిఒ ఉద్యోగం సాధించారు. దీనితో ప్రభుత్వం తిరువూరుకు పోస్టింగ్ ఇచ్చింది. తొలి పోస్టింగ్ తిరువూరు ఆర్‌డిఒగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు తహశీల్దార్ సురేష్ బాబు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.



వివాహ కుటుంబానికి అందిస్తున్న భోజనం

వివాహానికి ఉచిత భోజనం

జగ్గయ్యపేట: రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో భాగంగా నిరుపేదల వివాహానికి కూడా భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను చేపట్టారు. పట్టణంలోని విలియంపేటకు చెందిన దారెల్లి రమేష్ కుమార్తె వివాహం సంద్భంగా సామినేని ఉదయభానుకు సమాచారం అందించారు. ఈ మేరకు నిర్వాహకులు జివిడి ప్రసాద్, పిఎ ప్రసాద్‌లతో మాట్లాడి రాజన్న క్యాంటీన్లో దాదాపు 100 మందికి భోజనాలు వండించి అందజేశారు.



అవగాహన కల్పిస్తునన వ్యవసాయాధికారులు

విత్తనోత్పత్తిపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : మండలంలోని కోకిలంపాడులో జిల్లా శిక్షణా కేంద్రం విజయవాడ ఉప సంచాలకుల కార్యాలయ వ్యవసాయ అధికారిణి బి.సత్యవతి బుధవారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులున్నాయని, నీటి యాజమాన్యం చేపట్టడానికి వీలులేని పరిస్థితి ఉందని అన్నారు. వెదజల్లే వరి, ప్రత్తి వంటి పంటలు నీటి ఎద్దడికి గురైనపుడు పంట భూమి నుండి పోషకాలను తీసుకోలేదని, కాబట్టి శాస్త్రవేత్తల సలహా మేరకు యూరియా లీటరు నీటికి 20 గ్రాములు లేదా మల్టీ కే 5 గ్రాముల లీటరు నీటికి కలిపి ఉదయం లేదా సాయంత్రం వేళల్లో పిచికారీ చేసినట్లైతే కొంతవరకు పోషకాలను మొక్క తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పి.పద్మ, ఉద్యాన గ్రామ సహాయకురాలు బి.కష్టకుమారి, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌టి మహిళలపై దాడి చేసిన వారిని

కఠినంగా శిక్షించాలి

నిరసనల్లో నేతల డిమాండ్



చల్లపల్లిలో నిరసన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు



అవనిగడ్డలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-చల్లపల్లి : మోపిదేవి మండలం కే కొత్తపాలెం గిరిజన మహిళ పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు మాట్లాడుతూ కే కొత్తపలెంకు చెందిన మత్తి రాజా చంద్ యజమాని గిరిజన బాలికను ఇంటికి పని ఉందని పిలిచి దొంగతనం అంటగట్టి తీవ్రంగా కొట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు . యజమానిని ఇదేమిటి అని ప్రశ్నించిన బాధితురాలు బంధువులు ఇద్దరు మహిళలను కూడా అమానుషంగా కొట్టి తీవ్రంగా గాయపరచడం తగదన్నారు. ఆ యజమాని మత్తి రాజా మోపిదేవి పోలీస్ స్టేషన్లో గిరిజన బాలికపై కేసు నమోదు చేయగా మోపిదేవి ఎస్ఐ మరియు మహిళా కానిస్టేబుల్ కలిసి బాధితురాలను కొట్టి చిత్రహింసలకు గురిచేశారని, కావున దాడి చేసిన యజమానినీ, ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ పై ఎస్సీ ,ఎస్టీ చట్టం ప్రకారం శిక్షించాలన్నారు., ఎస్సై ని సస్పెండ్ చేసి బాధిత మహిళకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని, రెండు లక్షలు రూపాయలు నష్టపరిహారం, ఇళ్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కె. గోపాల కృష్ణకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు కోటేశ్వరరావు, బుద్దిస్ట్ సోడా బత్తిన ఆదినారాయణ, జై భీమ్ సంఘం నాయకులు బూసి సుబ్రమణ్యం , వరిగంజి అర్జున్ రావు, మాతంగి నరసింహారావు, పరుచూరి జనార్దన్ రావు సిపిఐ ఎంఎల్, చాటగడ్డ సుధీర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బళ్ల వెంకటేశ్వరరావు, లంకపల్లి సత్యనారాయణ, కలపాల దానయ్య, పజవుల్లా ఖాన్, మేడంకి వెంకటేశ్వరరావు, గోళ్ళ సాంబశివరావు, ఎండి కరిముల్లా పాల్గొన్నారు.

ఎస్ఐ సహా నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మొవ్వ : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన మోపిదేవి మండలం కె కొత్త పాలెం గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలపై అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నేత సహా మరికొందరు దాడిచేసిన ఘటనలో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన మోపిదేవి ఎస్ఐ తో పాటు దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత గిరిజన మహిళలకు ప్రభుత్వం న్యాయం చేయాలని అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాలకు చెందిన పలువురు దళిత న్యాయవాదులు డిమాండ్ చేశారు. బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయాల్సిన మోపిదేవి ఎస్ఐ అధికారపక్షం ప్రలోభాలకు తలొగ్గి తీవ్రగాయాలతో ఆశ్రయం కోరి వచ్చిన బాధిత గిరిజన మహిళలను చిత్రహింసలకు గురి చేయడం ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనేనన్నారు. కొల్లూరి రామాంజనేయులు, ఆరే దఐవకబుుప , పులి శ్రీనివాసరావు తదితర న్యాయవాదులు గిరిజన మహిళలపై జరిగిన దాడిని ఖండించిన వారిలో ఉన్నారు.

మహిళలను ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మోపిదేవి మండలం కే కొత్తపాలెం ఎస్టీ మహిళలపై దాడి సంఘటనలో అవనిగడ్డ ఎమ్మెల్యే రమేష్‌బాబు బాధితులను ఆదుకోవడంలో వైఫల్యం చెందారని టిడిపి నాయకులు విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ బాధితులను ఎస్సీ ఎస్టీ ఛైర్మన్, అనేక పార్టీలు, కుల సంఘాలు వెళ్లి పరామర్శించిన తరువాత మాత్రమే ఎమ్మెల్యేకు చలనం వచ్చిందా అని విమర్శించారు. బాధితులపై దాడి చేసిన మత్తి రాజా అతని సోదరి రాధికపై పోక్సో కేసు పెట్టాలని, అదేవిధంగా సచివాలయం పోలీస్, మోపిదేవి ఎస్సైపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వారిని విధుల నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఒక్కొక్క బాధితురాలికి ఎస్టీ కమిషన్ ద్వారా రూ రెండు లక్షల రూపాయలు ఇప్పించాలని, దెబ్బలు తిన్న బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని, బాధితురాలు ముగ్గురికి మోపిదేవిలో ప్రభుత్వ స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటూరు వినయ్ పాల్గొన్నారు



ఉయ్యూరు ఆర్‌డిఒగా రాజు బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు ఆర్డీవోగా డి.రాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆర్డీవోగా ఉన్న ఎన్. విజయ్ కుమార్ రామాయపట్నం పోర్టు జనరల్ మేనేజర్గా బదిలీకాగా ఆయన స్థానంలో భీమవరంనుండి రాజు ఉయ్యూరు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా విజయకుమార్ నుండి బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళుతున్న ఎన్ విజయ్ కుమార్ కు తహసీల్దార్లు, కార్యాలయ ఉద్యోగులు, ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరావు వీడ్కోలు పలికారు.

శరవేగంగా గృహాల నిర్మాణం : ఎఇ



హౌసింగ్ ఏఈ భవాని ప్రసాద్

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలో 12 వందల 34 గృహాలు ప్రారంభ మయ్యాయని, 863 పూర్తయ్యాయని, 424 వివిధ దశలో నిర్మాణం కొనసాగు తున్నాయని హౌసింగ్ ఏఈ భవాని ప్రసాద్ అన్నారు. బుధవారం మండలం లోని మండల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో 197 పూర్తిచేయని, 524 వివిధ దశలలో ఉన్నాయని ఆయన తెలిపారు. మంటాడ, గురజాడ, మద్రివాడ, కష్టాపురం, లంకపల్లి జగనన్న కాలనీలో గహాలు శరవేగంగా పూర్తి అవుతున్నాయని అన్నారు. రోడ్లు కరెంటు విద్యుత్ సౌకర్యం మౌలిక వసతుల కోసం కృషి చేస్తున్నామని అన్నారు.

తేజస్వికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-గుడివాడ : డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేయడంతో డాక్టరేట్‌ను గుడివాడ యువతి పొట్లూరి తేజస్వి అందుకున్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ మాజీ స్టేషన్ మాస్టర్ పొట్లూరి మోహనగాంధీ కుమార్తె తేజస్వి డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో వన్ ఆటోమేటెడ్ ఆన్లైన్ ప్రాక్టరింగ్ సిస్టం ఫర్ మానిటరింగ్ అనామలెస్ స్టూడెంట్ బిహేవియర్ అంశంపై పిహెచ్‌డి పూర్తి చేయడంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లావు రత్తయ్య తదితర ప్రముఖులు తేజస్వికు డాక్టరేట్ పట్టాను అందజేశారు. చిన్న వయసులోనే డాక్టరేట్ సాధించిన తేజస్వను, పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుత తన విజయానికి దిశా నిర్దేశం చేసిన గైడ్ డాక్టర్ ఫణికుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



డాక్టరేట్‌ను అందుకుంటున్న తేజస్వి

నేటి నుంచి ఈక్రాప్ జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 2023 ఖరీఫ్ సీజన్ లో కృష్ణా జిల్లాలో 4,13,413 ఎకరాలలో పంటల సాగు, ఈ -క్రాప్ పూర్తిచేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్. పద్మావతి తెలిపారు. జిల్లాలోని గ్రామాలలో అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 26 వ తేదీ నుండి 29 వరకు ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శిస్తామని, గ్రామ సభలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ గ్రామసభలలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో వున్న రైతుల ఈ క్రాప్ నమోదు అన్నీ వివరములను సమగ్రముగా చదివి వినిస్తామన్నారు. కావున రైతు సోదరులు మీ రైతు భరోసా కేంద్రంలో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించబడిన ముసాయిదా జాబితాను పరిశీలించి, అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లైతే సవరణ కొరకు మీ రైతు భరోసా కేంద్రములో వున్న వి.ఏ.ఏ, వి.హెచ్.ఏ.వి. ఎస్.ఏలను సంప్రదించి అభ్యంతరాలను రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : వంశీ



ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో సీఎండీఎఫ్ (ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు)10లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాలును, రంగన్నగూడెంలో నిర్మించిన సచివా లయం, ఆర్బీకే, విలేజ్ క్లినిక్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్మెల్యే వంశీ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని, సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. ఎంపీపీ యరగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ కసుకుర్తి రంగమణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షురాలు కసుకుర్తి స్వరూపరాణి, మండల అధ్యక్షుడు నక్క గాంధీ పాల్గొన్నారు.

అత్యాధునిక వసతులతో కూడిన గేటెడ్ కమ్యూనిటీ 'అయోధ్య'

- మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం నాని



మాట్లాడుతున్న గుర్రం నాని



అయోధ్య భవన సముదాయం

ప్రజాశక్తి - గన్నవరం : "రాష్ట్రంలో ఇప్పటివరకు మనం చూడని కార్పొరేట్ స్థాయి సదుపాయాలు.. కనీవినీ ఎరుగని అత్యాధునిక వసతులు.. ఒక్కసారి చూస్తే అబ్బుర పరిచే ఆనందం మీ సొంతం.. ఆహా నా అందమైన ఇల్లు అనుకునేలా అనుభూతి కలిగిస్తోంది ఈ అయోధ్య...దీని అవుట్ లుక్ చూస్తే ఒక మహానగరమే అనిపిస్తుంది.. చరిత్రలోనే అత్యద్భుతంగా గన్నవరంలో రూపుదిద్దుకున్న లార్జెస్ట్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్ పనులన్నీ పూర్తి చేసుకుంది. ఇప్పటికే దీనిలో ఇల్లు తీసుకున్న వారు గృహప్రవేశాలు చేసి కొత్త అనుభూతిని సొంతం చేసుకున్నారు.. దేశ విదేశాల నుంచి వచ్చినవారు కార్పొరేట్ హంగులున్న అపార్ట్‌మెంట్ కోసం తిరిగి 'అయోధ్య'లో అడుగుపెడుతున్నారు.. ఆ వెంటనే వారికి నచ్చిన మెచ్చిన అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేస్తున్నారు.." అని అయోధ్య మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం నాని తెలిపారు. గన్నవరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్తగా తెలుగు జాతికి అత్యాధునిక అపార్టుమెంట్లను అంకితం చేస్తామన్నారు. తమ సారధ్యంలో కేవలం 12 నెలల కాల వ్యవధిలో అత్యద్భుతంగా రూపుదిద్దుకున్న 17 బ్లాకులు 670 అపార్టుమెంట్ల లార్జెస్ట్ గేటెడ్ కమ్యూనిటీ 'అయోధ్య' అని చెప్పడానికి సంతోషిస్తున్నామని చెప్పారు. కేవలం రెండు నెలల స్వల్ప సమయంలోనే అపార్ట్‌మెంట్ల యజమానులు, వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల కోలాహలం ఇక్కడ కనిపిస్తోందన్నారు. విజయవాడ అంతర్జాతీయ విమానా శ్రయానికి అత్యంత సమీపంలో అంతర్జాతీయ సౌకర్యాలతో, అత్యాధునిక హంగులతో ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీగా ఆవిర్భవించిన లగ్జరీ అపార్టుమెంట్ల సముదాయం ఇది అన్నారు. 'అయోధ్య' నిర్మాణం పూర్తికా వచ్చిందని, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ వీటిని ప్రారంభిస్తారని చెప్పారు. దీనిలో పిల్లలు ఆడుకునేందుకు ఆటస్థలం, పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆవరణను పచ్చదనంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నీటికి ఇబ్బంది లేకుండా బోర్లు ఏర్పాటు చేసి అందులో నీటిని రోజు ఐదు లక్షల లీటర్లు శుభ్రం చేసి అపార్టుమెంట్ వాసులకు అందిస్తామన్నారు. జిమ్, స్విమ్మింగ్ పూల్ వంటి సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి అవసరానికి బయటకు వెళ్లకుండా లోపలే అతిపెద్ద సూపర్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హోటల్ సదుపాయం కూడా ఉంటుందన్నారు. చుట్టూ సిమెంట్ రోడ్లు, అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లపాటు ఈ ప్రాజెక్టు నిర్వహణ మొత్తం తామే చూస్తామని నాని వివరించారు. గేటెడ్ కమ్యూనిటీలో ఉండాలనుకునే వారికి ఇదొక గొప్ప సదవకాశమన్నారు.

త్వరలో ఉర్దూ అకాడమీ అవార్డుల నగదు జమ

డైరెక్టర్ మస్తాన్ వలి హామీ

ప్రజాశక్తి - భవానీపురం : ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.ఎస్.ఇమామ్ బాషా బుధవారం భవానీ పురంలోని ఎపి ఉర్దూ అకాడమీ కార్యాలయంలో డైరెక్టర్/సెక్రెటరీ షేక్ మస్తాన్ వలీని కలిశారు. అవార్డులు పొందిన వారికి ఇప్పటి వరకు పారితోషికం అందలేదని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై వలీ స్పందిస్తూ 10 రోజుల్లో అమౌంట్ సంబంధిత వ్యక్తుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేస్తామని హామీ ఇచ్చారు.



వలీకి వినతిపత్రం అందిస్తున్న బాషా

'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులకు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం కోసం దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి బి.విజయ భారతి ఒక ప్రకటనలో తెలిపారు. జిఒ ఎంఎస్ నెంబరు 58 సాంఘీక సంక్షేమ శాఖ తేదీ 12.10.2023 ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా బలహీనమైన/వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. యుపిఎస్‌సి నిర్వహించే ప్రిలిమ్స్ అండ్ మెయిన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆర్థిక సహాయం



అందించడం కోసం ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.లక్ష, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50 వేలు నగదు ప్రోత్సాహకం అందిస్తారని ఆమె తెలిపారు. అభ్యర్థులు jnanabhumi.ap.gov.in పోర్టల్‌లో అందించిన వెబ్ లింక్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తును నమోదు చేసి నింపాలని, పోర్టల్‌లో దరఖాస్తులను నమోదు చేసుకోవడానికి నవంబరు 4వ తేదీ గడువుగా ఉందని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

రైతు కంట కన్నీరు

పొలాల్లో నీరు పారలేదు. దివి సౌత్ సెక్షన్ కెనాల్ పరిధిలోని నాగాయలంక మండలం గుల్లలమోద తదితర ప్రాంతాల్లోనూ వరి పొలాలు ఎండిపోతున్నాయి. కాల్వల్లో కొద్ది మొత్తంగా వస్తున్న నీరు పొలాలకు మళ్లించుకునేందుకుగాను ఈ ప్రాంత రైతులు ఇంజన్లు, గుల్లపంపులు వాడుతున్నారు. ఎవరికి వారు తమ పంటను సంరక్షించుకునే క్రమంలో సాగునీటి కోసం నానా పాట్లు పడుతున్నారు. బందరు మండలం పెదపట్నం రైతులు తమ పొలాలకు నీరు మళ్లించుకోవడానికి బంటుమిల్లి కెనాల్‌కు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేశారు. అయితే బంటుమిల్లి సర్పంచ్‌తోపాటు గ్రామస్తులు అక్కడికి చేరుకుని అడ్డుకట్టలను తొలగించారు. ఇలా జిల్లా అంతటా పంటల సంరక్షణకు సాగునీటి కోసం రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలోనే నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని విపక్ష పార్టీల వారు ఆందోళనలు చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు.

దసరా ఉత్సవాల ద్వారా రూ.7.07 కోట్ల ఆదాయం

టికెట్లు 25,086 విక్రయించడం ద్వారా కోటీ 25 లక్షల 43 వేల రూపాయలు, రూ.300 దర్శన టికెట్ల కింద 18,249 టిక్కెట్లు విక్రయాల ద్వారా 54 లక్షల 74వేల 700 రూపాయలు, రూ.100 దర్శన టికెట్లలో 35,008 టిక్కెట్ల విక్రయాల ద్వారా 35 లక్షల 800 రూపాయలు, కేశఖండనలో 1,16,899 టికెట్ల ద్వారా 46 లక్షల 75 వేల 960 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 26వ నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు నిర్వహించిన ఉత్సవాల్లో రూ.15 లడ్డూ ప్రసాదంలో 11,56,973 టికెట్ల ద్వారా కోటీ 73 లక్షల 54 వేల 595 రూపాయలు, రూ.500 దర్శన టికెట్లలో 20,394 టికెట్ల విక్రయాల ద్వారా కోటీ ఒక లక్షా 97 వేల రూపాయలు, రూ.300 దర్శన టికెట్లలో 23,818 టికెట్ల విక్రయాల ద్వారా 71 లక్షల 45 వేల 400 రూపాయలు, రూ.100 దర్శన టికెట్లలో 49,603 టికెట్ల విక్రయాల ద్వారా 49 లక్షల 60 వేల 300 రూపాయలు, కేశఖండనలో 45,176 టికెట్ల ద్వారా 11 లక్షల 29 వేల 400 రూపాయలు ఆదాయం వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

లక్ష్మీ తిరుపతమ్మ నర్సరీ బాధిత రైతులకు న్యాయం

చనుమోలు సైదులు మాట్లాడుతూ పెనుగొలను, ఊటుకూరు గ్రామాల్లో కల్తీ మిర్చి విత్తనాలతో నష్టపోయిన రైతులకు డిఎల్‌సిసి నిర్ధారించిన ప్రకారం బాధితులైన 161 ఎకరాల రైతులకు రూ.91 వేల చొప్పున నష్టపరిహారంగా ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ ఎకరాకు రూ.35 వేలు ఇచ్చేవిధంగా రైతులతో బలవంతంగా ఒప్పందం కుదిర్చారని వివరించారు. చివరికి రైతుల అకౌంట్లో ఎకరాకు రూ.30 వేల చొప్పున మాత్రమే పడ్డాయన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని గతంలో నిర్ధారించిన విధంగా ఎకరాకు రూ.91 వేల చొప్పున ఇప్పించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్ నాగమణెమ్మ, ఉద్యాన శాఖ అధికారి పి.బాలాజీకుమార్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనితాబాను, ఎవో ఊర్మిళ, శాస్త్రవేత సి.శారద, కౌలు రైతు సంఘం పూర్వ కార్యదర్శి ఎన్.నరసింహ, రైతు ప్రతినిధి జి.ఎస్ ఆర్‌కె ప్రసాద్, బాధిత రైతులు పాల్గొన్నారు.



ఎపి కౌలు రైతు సంఘం నేతలు, నర్సరీ బాధిత రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

ముస్లిం శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు : ఎంఎల్‌సి

ప్రజాశక్తి - విజయవాడ : రంజాన్ నాటికి అజిత్ సింగ్ నగర్ ఖబరస్థాన్‌ను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతామని ఎంఎల్‌సి ఎండీ రుహుల్లా అన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి బుధవారం ఆయన ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించారు. తక్షణమే అభివద్ధికి అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన కోరారు.

సాగు,తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి : ఎంపి



సాగునీటి సమస్యలపై హామీ ఇస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్



సొర్లగొంది గ్రామ సచివాలయం ప్రారంభిస్తున్న ఎంపి, ఎంఎల్ఎ, కలెక్టర్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గ పరిధి లోని సముద్రలు తీర ప్రాంత గ్రామాలలో తగు సాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని బందరు పార్లమెంట్ సభ్యులు బాలశౌరి తెలిపారు. బుధవారం నాగాయలంక మండలం దిండి తలకడ దీవి సరళ గొంది దీన దయాళ పురం గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయ భవనాలను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జిల్లా కలెక్టర్ రాజబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సంద´ర్భంగా ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలలో సాగు తాగునీటి సమస్య గ్రామాల ప్రజలు తమ దష్టికి తీసుకురావడం జరిగిందని, ఆ సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులతో మాట్లాడి త్వరలో ఆ సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని గ్రామస్తులకు ఎంపీ హామీ ఇచ్చారు. సాగునీరు సమస్య అధికంగా ఉన్నప్పటికీ ఒకటి రెండు రోజుల్లో ఎక్కువ నుంచి కాలువల ద్వారా నీటి లభ్యత పెరుగుతుందని తెలిపారు. ఏ గ్రామాల్లో సాగునీరు పంట కాలువలకు చేరడం లేదు.. ఎగువ ప్రాంతాల్లో ఉన్నటువంటి కాలువ మీరు కొంతమేర విడుదల చేసి దిగు ప్రాంత సాగు భూములకు అందే విధంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో సాగునీరు అందే విధంగా కషి చేస్తానన్నారు. నాగాయలంక మండలం ఏటిమోగా ఎదురు మొండి వారధి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ముగిసిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎంపీ తెలిపారు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ఒకటి రెండు రోజుల్లో ప్రధాన పంట కాలువకు నీటి ఉధతి పెరుగుతుందని, ఈ నీటిని పూర్తిస్థాయిలో చివరి భూములకు చేరే విధంగా కషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ తహసీల్దార్ విమల కుమారి, ఎంపీపీ భోగాది రాఘవరాణి, అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ అధ్యక్షులు భోగాది శేషగిరిరావు పాల్గొన్నారు



మాట్లాడుతున్న వర్ల కుమార్ రాజా

దాడులకు పాల్పడటం అనైతికం : టిడిపి

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్సార్ పార్టీ చేసే దాడులను తెలుగుదేశం పార్టీ సహించదని, తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలు, మై నేమ్ ఇందిరా కారును ధ్వంసం చేయడం ఆ నైతిక చర్య అని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని గోపువాని పాలెంలో తెలుగుదేశం మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు మై నేమ్ ఇందిరా ఇంటి వద్ద ఉన్న కార్లను అర్ధరాత్రి వేళ వైసీపీ గూండాలు అద్దాలు పగలగొట్టి దాడి చేయడం అనైతిక చర్యని ఆయన అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు ఎక్కువయ్యాయని, ఈ దాడులను ఖండిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, లింగమనేని రామారావు, మోటూరు వెంకటసుబ్బయ్య, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



కాంప్లెక్స్ ప్రారంభిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియం కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో మూడు కోట్ల అంచనాలతో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కొడాలి మాట్లాడుతూ ఎన్టీఆర్ ముందుచూపుతో ప్రభుత్వంపై ఆధారపడకుండా వాణిజ్య దుకాణాలతో కూడిన స్టేడియం నిర్మించారన్నారు. ప్రస్తుత కమిటీ మరిన్ని నిధులు సమకూరేలా నూతన కాంప్లెక్స్ నిర్మించడం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి శివసుబ్రమణ్యేం(చంటి), స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, కోచ్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వాహనాలపై నకిలీ ప్రెస్‌స్టిక్కర్లు



ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం పోలీసులు ఎన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికి ఫలితం లేకుండా పోతుంది. ఈ నేపథ్యంలోనే వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని కొందరు రోడ్లపై ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఇష్టారీతిన తిరుగుతున్నారు. బాపులపాడు మండలంలో చాలామంది ప్రెస్ స్టిక్కర్లను తమ కార్లు, ద్విచక్ర వాహనాలపై అంటించుకుని దర్జాగా తిరుగుతున్నారు. వాస్తవంగా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్లో సుమారు 30 మందికి విలేకరులు ఉండగా 100కు పైగా ప్రెస్ స్టిక్కర్లుతో ద్విచక్ర వాహనాలను నడుపుతున్నారు. బాపులపాడు మండలంలో అసలు విలేకరులు ఎవరు..?నకిలీ విలేకరులు ఎవరు..? అనే విషయం అధికారులకు, పోలీసులకు అంతు చిక్కడం లేదు. ప్రెస్ స్టిక్కర్ల ముసుగులో కొందరు నకిలీ విలేఖరులు అక్రమాలకు పాల్పడుతున్నట్ల గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఇలాంటి నకిలీ విలేకరులపై పోలీసులు దష్టి సారించి వారి ఆటలు కట్టించాలని, విలేకరులు కానీ వారి ద్విచక్ర వాహనాలపై ఉన్న స్టిక్కర్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.





పంటపొలాల్లో దిగాలుగా కూర్చున్న రైతులు

సాగునీరందించి పంటలను కాపాడాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండలంలోని గుల్లల మోద గ్రామంలో సాగునీరందక ఎండిన పంటలను బుధవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగునీరు లేక నష్టపరిహారం అందక నష్టపోతున్న బీసీ ఎస్సీ రైతులకు న్యాయం చేయకుండా ఎన్ని బస్సు యాత్రలు చేసినా ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. నాలుగేళ్లుగా 300 ఎకరాలలో రైతులు సాగుకు దూరంగా ఉంటే కనీసం ఒక పైసా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. పొలాలన్నీ బి డు బారిపోయినా సాగునీరు ఇవ్వటం లేదన్నారు. కోడూరు మండలంలో 4 ఎకరాలు సాగుకు నోచుకోవటం లేదని తాసిల్దార్ కార్యాలయంలో అర్జీ ఇవ్వటానికి వెళ్లబోతే హౌస్ అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. రైతులకు సహాయం చేయకపోతే ఎన్ని యాత్రలు చేసినా ప్రయోజనం సూన్యమని బుద్ధ ప్రసాద్ హితవు పలికారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నాగకళ్యాణి

ఓపెన్ హౌస్‌పై అవగాహన

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారు పూడిలోని పోలీస్‌స్టేషన్‌లో అమరవీరుల వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ఎస్సై పి నాగ కళ్యాణి, సిబ్బందితో కలసి పోలీస్ స్టేషన్‌లో స్కూలు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో విధివిధానాలు ,ఫ్రెండ్లీ పోలీ సింగ్, ఆయుధాలు వాడకం, స్టేషన్లో వివిధ రకాలు గదులపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో రైటర్ అప్పారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

ఈవీఎంల తనిఖీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్‌లో ఈవీఎంలు, వివిప్యాట్ ల ఫస్ట్ లెవెల్ చెక్(ఎఫ్ ఎల్ సి)ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజా బాబు బుధవారం పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కష్ణాజిల్లా కేంద్రం మచిలీ పట్నంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్లలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలు తప్పక పాటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనిఖీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరగాలని, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పకుండా హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఐడి కార్డులు లేకుండా ఇతరులను లోనికి అనుమతించరాదని, మొబైల్ ఫోన్లు లోనికి అనుమతించకూడదని, భద్రతా అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ పర్యవేక్షకులు, డిపిఓ నాగేశ్వర నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ముఖ్యమైన సంఘటనలు తక్షణమే తెలియజేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కృష్ణాజిల్లాలో ఎక్కడైనా ముఖ్యమైన సంఘటనలు జరిగితే ఆ విషయం తక్షణమే కలెక్టరేట్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, జిల్లా అధికారులు,క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమైన సంఘటనలు, ప్రభుత్వ భవనాల ప్రారంభం, ఓటర్ల జాబితా ,విద్య, జగనన్న ఆరోగ్య సురక్ష, ధాన్యం సేకరణ, వ్యవసాయం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలపై దాడులు, మతులు వంటి ముఖ్యమైన సంఘటనలు జరిగినప్పుడు సంబంధిత ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఆ సమాచారం తక్షణమే ఆర్డీవోలకు తెలియజేయాలని, వారు అన్ని విధాల విచారించుకొని సమగ్ర సమాచారాన్ని సంయుక్త కలెక్టర్ కు గాని,లేదా జిల్లా రెవెన్యూ అధికారికి గానీ తెలియజేయాలన్నారు. జిల్లాలో ఏదేని ప్రభుత్వ శాఖ ప్రత్యేకించి ఇంజనీరింగ్ అధికారులు వారి పరిధిలో ప్రజాప్రతినిధులు పాల్గొనే భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమాల వివరాలను ముందుగా కలెక్టరేట్ కు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తీవ్రంగా పరిగణిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఈనెల 27వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. మచిలీ పట్నం నగరంలో ఇకపై రహదారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ పశువులు కనిపించరాదని, ప్రమాదాలు జరగరాదని స్పష్టం చేస్తూ ఒకవేళ ఎక్కడైనా పశువులు ఉంటే వాటిని వెంటనే ఎంపిక చేసిన ప్రాంతానికి తరలించాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్సో ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీ వోలు, తహసిల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా తేరు ప్రదక్షిణ

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక దివ్యబాలయేసు దేవాలయ 8 మహెూత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రతిరోజు దివ్యసప్రసాద ఆరాధన జపమాలను కొనియాడుతూఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు దేవాలయంలో పాల్గొంటారు. బుధవారం దివ్య బాల యేసు దేవాలయం నుండి విచారణ గురువులు ఫాదర్ పసల తోమాస్ ఆధ్వర్యంలో లూర్థుమాత స్వరూపం తేరును గన్నవరం పట్టణ పురవీధులలో ఊరేగిస్తూ తేరు వెంబడి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మరియ తల్లి గీతాలను ఆలపిస్తూ జపమాలను జపిస్తూ సాగారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు నీలం జాకోబ్ విజయకుమార్, దేవరాజు, కుమార్ పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై కొనసాగుతున్న రద్దీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 23వ తేదీతో ఘనంగా ముగిశాయి. అయితే దసరా ఉత్సవాలు ముగిసిన తరువాత మరో మూడు రోజుల పాటు పలు జిల్లాలకు చెందిన భవానీలు మాలాధారణ ధరించి అమ్మవారి మొక్కు తీర్చుకోవటం సంప్రదాయం. ఈ నేపథ్యంలో బుధవారం దుర్గమ్మను దర్శించుకునేందుకు భవానీలు పోటెత్తారు. మంగళ, బుధవారాలలో మొత్తం మీద సుమారు రెండు లక్షల మంది వరకూ భవానీలు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. దసరా ముగిసిన రెండో రోజు బుధవారం తెల్లవారుజాము నుంచే భవానీలు కుటుంబ సభ్యులతో సహా నగరానికి చేరుకున్నారు. తలనీలాలు సమర్పించేందుకు సీతమ్మవారి పాదాల వద్ద గల ఇరిగేషన్ స్థలంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కేశఖండన శాల వద్ద మొక్కలు తీర్చుకుని నదీలో జల్లు స్నానాలు ఆచరించి, వినాయకుని గుడి వద్ద నుండి క్యూ మార్గంలో ఇంద్రకీలాద్రి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అయితే తల నీలాలు సమర్పించేందుకు భక్తులు టిక్కెట్ రేటు రూ. 40 చెల్లించినా, మాకు కూడా డబ్బులు ఇవ్వాలని కొందరు బార్బర్లు భక్తులను డిమాండ్ చేస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. దీనిపై దేవస్థానం అధికారులు దృష్టి పెట్టా భవానీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.


దుర్గగుడిలో భవానీల రద్దీ

ఆరు లడ్డూలే...

దసరా ఉత్సవాల్లో ఎన్ని లడ్డు ప్రసాదాలు కావాలంటే అన్ని ఇచ్చిన దేవాలయ అధికారులు, ఇప్పుడు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భవానీలకు ఆరు లడ్డూలు తప్పించి ఇచ్చేది లేదని చెబుతున్నారని భవానీలు వాపోతున్నారు. మరి కావాల్సినన్ని లడ్డూలు అండుబాటులో ఉంచామని దుర్గగుడి అధికారులు చెప్పిన విషయం విధితమే. కానీ బుధవారం లడ్డూ కౌంటర్లలో లడ్డూలు కొందామని వెళ్లిన భవానీలకు ఒక్కొక్కరికీ ఆరు లడ్డూలు మాత్రమే ఇస్తున్నారని భవానీలు చెబుతున్నారు. దీంతో దేవాలయ అధికారులు లడ్డూలు అందుబాటులో ఉంచకపోవటంపై భవానీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.


మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

15న బహిరంగ సభ విజయవంతానికి కృషి

సిపిఎం రాష్ట్ర నేత బాబూరావు పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ: సిపిఎం సింగ్ నగర్ ప్రాంత కార్యకర్తల సమావేశం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి హెచ్.బాబూరావు మాట్లాడుతూ నవంబరు 15న సింగ్‌నగర్‌లోని ఎంబి స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు ఎస్‌కె నిజాముద్దీన్, కె కష్ణ మురారి, ఎన్ సన్యాసిరావు, మహిళా నేతలు వి.చంద్రమణి, ఎం.బజ్జమ్మ, కోరుకొండ శ్రీను, ఎంఎన్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.



భువనేశ్వరిపై నిందలు సరికాదు : రాము

ప్రజాశక్తి-గుడివాడ: నారా భువనేశ్వరిపై కొడాలి నాని నిందలు మోపడం సరికాదని టిడిపి నేత వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం వెనిగండ్ల రాము తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విష సంస్కృతి ప్రవేశపెట్టి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎనిమిదో క్లాస్ చదివిన నానీకి హెరిటేజ్ లాంటి సంస్థ గురించి ఎలా తెలుస్తోందన్నారు. గుడివాడ అభివృద్ధి గురించి తప్ప అన్ని విషయాలు కొడాలి నాని మాట్లాడతాడని, రోడ్లపై ఉన్న గోతుల్లో పడి ప్రజలు చనిపోతున్నా ఎమ్మెల్యేకు అనవసరమని, ఏమి చేతకాని వ్యక్తిని ఎన్నుకున్నందుకు ప్రజలు సిగ్గు పడుతున్నారని విమర్శించారు. కొడాలి నానికి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఈ సమావేశంలో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సాయన రాజేష్, మజ్జి శ్రీనివాస్, దేవరపల్లి కోటి, కంచనపల్లి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

విజేతలకు మెమెంటో, సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి : ఇటీవల విజయ వాడలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొని కూచిపూడి నృత్యం ప్రదర్శించిన తాడే పల్లి విఆర్ అపార్టు మెంట్‌లోని రెండు బృందాలకు బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పి.మురళీ కృష్ణ బుధవారం మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ హేమంత్‌కుమార్, వజ్ర రెసిడెన్సీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.చంద్రశేఖర్, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

ఎంఎల్ఎ మల్లాది విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ : పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. గిరిపురంలోని బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాలలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, డీఎంహెచ్ఓ సుహాసిని, స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్, డిప్యూటీ డీఎంఓహెచ్ ఇందుమతితో కలిసి ఆయన పాల్గొన్నారు. సంక్షేమం, అభివద్ధితోపాటు పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. 24వ డివిజన్లోని 92వ వార్డు సచివాలయ పరిధిలో 958 గహాలను ఇంటింటి సర్వే ద్వారా ఆరోగ్య సిబ్బంది సందర్శించినట్లు తెలిపారు. 2,685 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 506 మందికి టోకెన్లు అందజేసినట్లు వెల్లడించారు. వీరందరికీ 5 దశల్లో ఉచితంగా ఆరోగ్య సేవలు అందించడంతోపాటు వ్యాధి నయం అయ్యేంతవరకు సరిపడా మందులు పూర్తి ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి ఒక్క ఆరోగ్య కేంద్రంలోనూ వారానికి రెండు రోజులు సోమ, గురు వారాల్లో ఉదయం 8 గంటలలోపు షుగర్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు.



కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే విష్ణు

రామకృష్ణాపురంలో...

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య రంగంలో సరికొత్త ఒరవడి అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. రామకష్ణాపురంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, డీఎంహెచ్ఓ సుహాసిని, స్థానిక కార్పొరేటర్ జానారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. శిబిరానికి హాజరైన వారితో మాట్లాడి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 6,729 మంది ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగపరచుకోగా.. వీరందరికీ 5,824 టెస్టులు, 2,021 మందికి కంటి పరీక్షలు, 715 మందికి ఈసీజీ టెస్టులు నిర్వహించినట్లు చెప్పారు. వీరిలో 715 మందిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 30వ డివిజన్లోని 246వ వార్డు సచివాలయ పరిధిలో 1,243 గహాలను ఇంటింటి సర్వే ద్వారా ఆరోగ్య సిబ్బంది సందర్శించినట్లు తెలిపారు. 3,064 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 550 మందికి టోకెన్లు అందజేసినట్లు వెల్లడించారు. అలాగే రామకష్ణాపురం ప్రజలకు మూడు వైపులా దేవీనగర్, అయోధ్యనగర్, ఇందిరానాయక్ నగర్లో మూడు అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-గుడివాడ : పట్టణంలోని ఒకటో వార్డులోని నాగవరప్పాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. గుడివాడ పట్టణ వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీనుతో కలసి మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రేమల్లి నీలాకాంత్, వెంపటి సైమన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.


గుడివాడలో...

సంగీత కార్యక్రమాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవాడలో తొలిసారిగా అబ్జల్యూట్ సన్‌బర్న్ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ డిఎం కె.ఎస్.ఎన్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అబ్జల్యూట్ సంస్థ సన్‌బర్న్‌తో కలసి వివిధ సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత కోసం సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరుగురు గ్లోబల్ ఆర్టిస్టులు, ప్రసిద్ధ డిజెలతో పదికిపైగా నగరాల్లో ప్రదర్శనలను నిర్వహించనున్నారని తెలిపారు. డిసెంబరు 28 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న సంగీత ఉత్సవానికి అబ్జల్యూట్ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.

రికార్డు స్థాయిలో అమెజాన్ విక్రయాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

అమెజాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్-2023లో అత్యధిక ఆర్డర్‌లు, లావాదేవీలు నమోదు చేసినట్లు అమెజాన్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ కిషోర్ తోట తెలిపారు. నగరంలోని అమెజాన్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో కేవలం 48 గంటల్లోకే అత్యధిక లావాదేవీలను నమోదుచేసినట్లు తెలిపారు.35 శాతం కంటే ఎక్కువ చిన్న మధ్య తరహా వ్యాపారాలు అమ్మకాలను సాధించినట్లు తెలిపారు. దాదాపు 80 శాతం మందికిపైగా కస్టమర్‌లు నాన్ మెట్రోల నుండి వచ్చారని పేర్కొన్నారు. సేల్ ప్రారంభమైన మొదటి గంటలోనే సెకనుకి 75 స్మార్ట్ ఫోన్‌లు విక్రయాలు జరిగాయన్నారు. వీటితో పాటు ల్యాప్‌టాప్‌లు, టీవీలు, బ్యూటీ, గృహాలంకరణ, ఫర్నిచర్, కిరాణ వంటివి ఎక్కువగా ఆర్డర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు.